మహిళా సంక్షేమానికి ప్రభుత్వం కృషి

పార్కింగ్ పాయింట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

ధన్వాడ/దామరగిద్ద, జనవరి 10 : మహిళల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని, ఆరుగ్యారెంటీల పథకాలను ప్రతి ఇం టికీ అందిస్తామని నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి అన్నారు. బుధవారం మండల కేం ద్రంలోని రైతువేదిక వద్ద 53మంది మహిళలకు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. త్వరలోనే కల్యాణలక్ష్మి పథకంలో రూ.లక్షతో పా టు తులం బంగారం అందిస్తామని వెల్లడించారు. దామరగిద్ద మండలం ఎల్వన్‌పల్లిలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణాని కి బుధవారం నారాయణపేట ఎమ్మెల్యే పర్ణికారెడ్డి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ధన్వాడ సింగిల్ విండో చైర్మన్ వెంకట్‌రాంరెడ్డి, మాజీ చైర్మన్ నిరంజన్‌రెడ్డి, ఎంపీటీసీలు మాధవి, సుధీర్‌కుమార్‌రావు, సర్పంచులు చంద్రప్ప, విమలమ్మ, నాయకులు నరహరి, సుదర్శన్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, శివరాములు, లక్ష్మణ్‌గౌడ్, ఏవో శివకుమార్, తాసీల్దార్ సింధుజా, ఎంపీడీవో శ్రీధర్, పీఏసీసీఎస్ చైర్మన్ ఈదప్ప, ఎంపీటీసీ బస్వరాజ్, నాయకులు పరిపూర్ణం, శరణ్యానాయక్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

నారాయణపేట రూరల్, జనవరి 10 : మండలంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే పర్ణికారెడ్డి అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అమ్మకోళ్ల శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడా రు. మండలంలో నెలకొన్న సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. పార్టీలకతీతంగా ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజా సమస్యలను పరిష్కరించాలని సూచించారు. రైతు బంధు డబ్బులు అందించాలని సర్పంచ్ రామ్మోహన్ సభ దృష్టికి తీసుకొచ్చారు. ప్రభుత్వం 200యూనిట్ల కరెంట్ ఉచితంగా ఇస్తామని హామీ ఇచ్చి బిల్లులు ఎందుకు వసూలు చేస్తున్నారని కొల్లంపల్లి సర్పంచ్ సాయిరెడ్డి సభలో ప్రశ్నించారు. గొర్రెల కోసం డీడీలు కట్టిన లబ్ధిదారులందరికీ గొర్రెలను పంపిణీ చేయాలన్నారు. సమావేశంలో జెడ్పీటీసీ అంజలి, పీఏసీసీఎస్ చైర్మన్ నర్సింహారెడ్డి, జెడ్పీకోఆప్షన్ తాజుద్దీన్, ఎంపీడీవో వెంకటయ్య, తాసీల్దార్ రాణాప్రతాప్‌సింగ్, శోభారాణి పాల్గొన్నారు.

బస్టాండ్‌లో పార్కింగ్ ఏర్పాటు

నారాయణపేట, జనవరి 10 : పట్టణంలోని బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన పార్కింగ్ పాయింట్‌ను బుధవారం ఎమ్మెల్యే పర్ణికారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నో పార్కింగ్ జోన్‌లో నిలిపే వాహనాలకు భద్రతా సమస్యతోపాటు జరిమానా కట్టాల్సిన పరిస్థితులు ఏర్పడతాయన్నారు. ఈ సమస్య పరిష్కారం కోసం పార్కింగ్ పాయింట్‌ను వాహనదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా సత్యనారాయణస్వామి ఆలయం ఆవరణలో గ్రామీణ వైద్య సేవకుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు వేణుగోపాల్, సదాశివరెడ్డి, వెంకటపతి, పృథ్వీరాజ్, సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు నర్సింగరావు, జమీర్‌పాషా, నారాయణరావు పాల్గొన్నారు.

బెల్టు షాపులు బంద్ చేస్తా..

- ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి



కుచ్చర్‌కల్ గ్రామంలో ఫిర్యాదులు తీసుకుంటున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి.

రాజాపూర్, జనవరి 10 : మండలంలో ఇసుక అక్రమ రవాణాను, ప్రతి గ్రామంలో అక్రమంగా నెలకోల్పిన బెల్టు దుకాణాలను శాశ్వతంగా బందు చేయిస్తానని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కుచ్చర్‌కల్‌లో ఏర్పాటు చేసిన ప్రజలతో ముఖాముఖి కార్యక్రమంలో భాగంగా ప్రజల సమస్యలపై ఫిర్యాదులు స్వీకరించారు. ముందుగా మండల కేంద్రంలోని జిల్లా ఉన్నత పాఠశాల అవరణలో పీఆర్టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ప్రతి పాఠశాలలో బాలికల కోసం తన సొంత నిధులు వెచ్చించి మరుగు దొడ్లు నిర్మిస్తానని హామీ ఇచ్చారు. అలాగే ప్రతి గ్రామంలో సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. పోలేపల్లి సెజ్‌లోని ప్రతి పరిశ్రామ యాజమాన్యంతో మాట్లాడి గ్రామాలను దత్తత తీ సుకోని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో వెంకట య్య, పీఆర్టీయూ మండలాధ్యక్షుడు గోపికాంత్, ఉపాధ్యాయులు, ఉదయ్‌కుమార్, సుధాకర్, బసయ్య, రఘునందన్‌రెడ్డి, నాయకులు కృష్ణయ్య, చంద్రకాంత్, సత్యం, వెంకటయ్య, గోవర్ధన్‌రెడ్డి, రమణ, రమేశ్, నర్సింహులు పాల్గొన్నారు.

ఆల కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ



నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

భూత్పూర్, జనవరి 10 : మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సోదరుడు ఆల శశిపర్ధన్‌రెడ్డి గుండెపోటుతో మృతిచెందగా, బుధవారం కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డితోపాటు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి అన్నాసాగర్‌కు వచ్చి పరామర్శించారు. అలాగే బీజేపీ జిల్లా నాయకుడు డోకూరు పవన్‌కుమార్‌రెడ్డి, ఎగ్గని నర్సింహులు, సత్తూర్ సత్యయ్యగౌడ్, ఆంజనేయులు, శ్రీనివాసులు ఆల కుటుంబాన్ని పరామర్శించారు.

ప్రజాపాలన దరఖాస్తుల పరిశీలన

మహబూబ్‌నగర్ టౌన్, జనవరి 10 : ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను బుధవారం మహబూబ్‌నగర్ మున్సిపాలిటీలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వివరాలు నమోదు చేయాలని సూచించారు.

డాటా ఎంట్రీ పకడ్బందీగా చేపట్టాలి..

ఊట్కూర్, జనవరి 10 : ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు పకడ్బందీగా చేపట్టాలని ఎంపీడీవో రమేశ్‌కుమార్ సూచించారు. బుధవారం స్థానిక మహిళా సమాఖ్య భవనంలో నిర్వహిస్తున్న ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీవో రాజు, పీఆర్ ఏఈ జగత్‌చంద్ర ఉన్నారు.

బాలానగర్‌లో..

బాలానగర్, జనవరి 10 : మండలంలోని తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి టీం మొత్తం 3,700 ప్రజాపాలన దరఖాస్తులు రాగా, బుధవారం సాయంత్రం నాటికి 3,300 దరఖాస్తులు ఆన్‌లైన్ చేసినట్లు తాసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. పకడ్బందీగా ఆన్‌లైన్ ప్రక్రియ చేపట్టినట్లు పేర్కొన్నారు. దరఖాస్తు ఫారాలు చదివి, పొరపాట్లు లేకుండా జాగ్రత్తలు తీసుకునేలా సిబ్బందికి పలు సూచనలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

అయోధ్య రాముడి అక్షింతల పంపిణీ

పూజలు చేస్తున్న నిర్వాహకులు

జడ్చర్లటౌన్, జనవరి 10 : మున్సిపాలిటీ పరిధిలోని స్వామినారాయణ్ గురుకుల్ పాఠశాలలో అయోధ్య రాముడి అక్షింతల వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం పాఠశాల ప్రాంగణంలో మొదటగా సీతా రామ లక్ష్మణ ఆంజనేయస్వాముల విగ్రహాలను ఉంచి అయో ధ్య నుంచి తెచ్చిన అక్షింతలను కలశంలో ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అక్షింతలను అందజేశారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ మండల, పట్టణ అధ్యక్షులు కృష్ణమూర్తి, శ్యాం, జగ్‌పాల్‌రెడ్డి, సర్వదర్శన్ స్వామిజీ, డైరెక్టర్ భావిశ్, కోఆర్డినేటర్ రాఘవాదిత్య, సాయిలక్ష్మి, సాకేత్‌ప్రవీణ్, శివకృష్ణ, రమేశ్‌రెడ్డి, కళ్యాణ్‌ప్రసాద్, శ్రీకృష్ణ, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కీళ్ల మార్పిడితో గంటలోనే నడిచిన రోగి

శస్త్ర చికిత్స అనంతరం రోగితో వైద్యులు

నారాయణపేట టౌన్, జనవరి 10 : పట్టణంలోని పీఎస్ సునంద మల్టీ స్పెషాలిటీ దవాఖానలో కీళ్ల మార్పిడి శస్త్రచికిత్స చేయగా, గంటలోనే రోగిని నడిపించారు. కర్ణాటక రాష్ట్రం చిన్నసంబరం గ్రామానికి చెందిన ఆశమ్మ కొన్నేండ్లుగా మోకాలి నొప్పితో బాధపడుతున్నది. బుధవారం పీఎస్ సునంద మల్టీ స్పెషాలిటీ దవాఖానలో వైద్యులు ప్రసాద్‌శెట్టి, దీపికా శెట్టి శస్త్ర చికిత్స నిర్వహించి రోగిని గంటలోపే నడిపించారు. హైదరాబాద్‌వంటి మెట్రో నగరాల్లో అందించే శస్త్ర చికిత్సను తక్కువ డబ్బులతోనే నిర్వహించి విజయవంతం చేయడంపై రోగి కుటుంబ సభ్యులు వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ టోర్నీకి క్రీడాకారుల ఎంపిక

మహబూబ్‌నగర్ టౌన్, జనవరి 10 : జనగామ జిల్లాలో ఈనెల 12 నుంచి 14వ తేదీ వరకు నిర్వహించనున్న జాతీయస్థాయి సీనియర్ సాఫ్ట్‌బాల్ టోర్నీలో పాల్గొనే క్రీడాకారులు ఎంపికయ్యారు. రాష్ట్ర పురుషుల జట్టుకు మోహన్, కిరణ్‌కుమార్, ప్రవీణ్‌నాయక్, జట్టు కోచ్‌గా సాధిక్‌అలీ ఎంపికయ్యారు. వీరి ఎంపికపై సంఘం కార్యదర్శి శోభన్‌బాబు, జిల్లా కార్యదర్శి శరత్‌చంద్ర, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆనంద్‌కుమార్ అభినందించారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

మహబూబ్‌నగర్ టౌన్/బాలానగర్, జనవరి 10 : తెలంగాణ వ్యాయామ విద్యా, ఉపాధ్యాయ సంఘం రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ఆవిష్కరించారు. బాలానగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు శంకర్‌నాయక్, కార్యక్రమంలో టీజీపేటా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నిరంజన్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు విలియమ్స్, కృష్ణయ్య పాల్గొన్నారు.

అబ్దుల్‌ఖాదర్ దర్గాలో..

మహబూబ్‌నగర్ టౌన్, జనవరి 10 : జిల్లా కేంద్రంలోని అబ్దుల్‌ఖాదర్ దర్గా ఉర్సు ఉత్సవాల్లో భాగంగా బుధవారం దర్గాలో స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడు వంశీచందర్‌రెడ్డి చాదర్ సమర్పించారు. దర్గా ముతావల్లి మహ్మద్ జమీర్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్నివర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. కులమతాలకు అతీతంగా అందరూ కలిసి మెలిసి ఉండాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వినోద్‌కుమార్, చంద్రకుమార్‌గౌడ్, సిరాజ్‌ఖాద్రీ, సీజే బెనహర్, అనిత, లక్ష్మణ్‌నాయక్, లింగంనాయక్, అజ్మత్, ఆవేజ్ ఉన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

బాలానగర్, జనవరి 10 : మండల కేంద్రంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మండలంలోని మోతిఘణపూర్ గ్రామానికి చెందిన సునీత, మోక్ష మృతి చెందారు. విషయం తెలుసుకున్న జెడ్పీ వైస్‌చైర్మన్ యాదయ్య బుధవారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం చెప్పారు. అలాగే ప్రభుత్వం మృతురాల కుటుంబ సభ్యులను ఆదుకోవాలని కోరారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు యాదిరెడ్డి, వెంకటేశ్,శేఖర్, వెంకటయ్య, లక్ష్మయ్య ఉన్నారు.

రేపు ఉద్యోగాల భర్తీకి ఇంటర్వ్యూలు

జడ్చర్లటౌన్, జనవరి 10 : 108 అంబులెన్స్ సర్వీస్‌లో మెడికల్ టెక్నిషియన్ ఉద్యోగాల భర్తీ కోసం ఈనెల 12న జడ్చర్లలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు 108 సర్వీసెస్ ప్రోగ్రాం మేనేజర్ మహబూబ్‌మీయా తెలిపారు. మహబూబ్‌నగర్, హైదరాబాద్ ప్రాంతాల్లోని 108 అంబులెన్స్ వాహనా ల్లో మెడికల్ టెక్నిషియన్‌గా పనిచేసేందుకు అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆయన తెలిపారు. బీఎస్సీ నర్సింగ్, జీ ఎన్ఎం, ఏఎన్ఎం, ఎంఎల్‌టీ, డీఎంఎల్‌టీ అభ్యసించి 30 ఏండ్ల లోపు వయస్సు కలిగిన వారు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన సూచించారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ ఒరిజనల్ సర్టిఫికెట్లతో పాటు జిరాక్స్ కాపీలను వెంట తీసుకొని ఇంటర్వ్యూకు హాజరుకావాలని ఆయన సూచించారు. జ డ్చర్ల ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో 108 కార్యాలయంలో ఈనెల12న ఉదయం 10 నుంచి సాయంత్రం 3 గంటల వరకు ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు సంబందించిన వివరాల కోసం 9581517828, 9100799527 నెంబర్లను సంప్రదించాలని పేర్కొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

మక్తల్ టౌన్, జనవరి 10 : సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కళాబృందం సభ్యుడు సురేందర్‌గౌడ్ అన్నారు. బుధవారం మక్తల్ మండలం అనుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన, సైబర్ నేరాలు, మహిళలపై వేధింపులు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. మహిళలు, బాలికలు, యువతులను వేధిస్తే 1930, డయల్ 100కు సమాచారం అందించాలన్నారు.

కార్మికులకు స్వెటర్లు అందజేత

దేవరకద్ర రూరల్ (చిన్నచింతకుంట), జనవరి 10 : చిన్నచింతకుంటకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు వజీర్‌బాబు చలికాలంలో కార్మికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఎనిమిది మంది చింతకుంట పంచాయతీ సిబ్బందికి చలికోట్లు అందజేశారు.

దోషులు శిక్ష నుంచి తప్పించుకోవద్దు

- ఎస్పీ హర్షవర్ధన్

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ హర్షవర్ధన్

మహబూబ్‌నగర్, జనవరి 10 : దోషులు శిక్ష నుంచి తప్పించుకోకుండా పోలీసులు విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ హర్షవర్ధన్ స్పష్టం చేశారు. బుధవారం ఎస్పీ కార్యాలయ సమావేశ మందిరంలో పోలీస్ అధికారులతో నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. 2022 బ్యాచ్‌కు చెందిన నూతన ప్రొహిబెషనరీ ఐపీఎస్ చిత్తరంజన్‌ను ఆహ్వానించి అధికారులకు పరిచయం చేసి మాట్లాడారు. నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి పారదర్శకమైన విచారణ చేపట్టాలన్నారు. ఎస్సీ, ఎస్టీ , ఫోక్స్ కేసులపై పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కోర్టులో సాక్షులను అన్ని విధాలతో హాజరుపర్చాలని తెలిపారు. బాధితులకు న్యాయం చేస్తూ దోషులకు శిక్ష పడేలా విధుల్లో బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. సమావేశంలో ఏఆర్ అదనపు ఎస్పీ సురేశ్‌కుమార్, డీఎస్పీ మహేశ్, డీఎస్పీ జీవీ రమణారెడ్డి, ఎస్‌బీ డీఎస్పీ కిరణ్, సైబర్ క్రైం సుదర్శన్‌రెడ్డి, ఏవో రుక్మిణి, ఎస్పీ సీసీ రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జితామిత్ర రాయుల ఆరాధనోత్సవాలు

నారాయణపేట, జనవరి 10 : పట్టణంలోని రాఘవేంద్రస్వామి ఆలయంలో బుధవారం జితామిత్ర రాయుల ఆరాధనోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి భజన, పల్లకీసేవ, సర్వసేవ, పుష్పాలంకరణ నిర్వహించారు. మంత్రాలయ గురుసార్వభౌమ విద్యాపీఠం అధ్యాపకుడు వెంకటేశ ఆచార్య, గురుసార్వభౌమ ప్రాజెక్టు అధికారి వాదిరాజ ఆచార్య భక్తులకు ఆధ్యాత్మిక ప్రవచనం చేసి జితామిత్ర రాయుల మహిమలను కొనియాడారు. కార్యక్రమంలో అర్చకులు నర్సింహాచారి, శక్తిపీఠం వ్యవస్థాపకులు శాంతానంద్‌పు రోహిత్, శేషు, నర్సింహ, నారాయణరావు, వినోద్, వెంకటేశ్, భక్తులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

భూత్పూర్, జనవరి 10 : ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని లంబడికుంట తండా ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రాథమిక పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్య అందించి ఉత్తమంగా తీర్చిదిద్దాలని సూచించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. కార్యక్రమంలో హెచ్‌ఎం పర్వీన్‌బేగం, ఉపాధ్యాయుడు శ్రీనివాసులు, ఏఎంవో శ్రీను, సర్పంచ్ కమలమ్మ, ఎంపీటీసీ రమణిబాయి, క్లస్టర్ హెచ్‌ఎం లావణ్య, సీఆర్పీ ఇక్రాం పాల్గొన్నారు.

హుండీ లెక్కింపు

నవాబ్‌పేట, జనవరి 10 : మండలంలోని మైసమ్మ దేవాలయ బ్రహ్మోత్సవాల హుండీని బుధవారం ఆలయ ప్రాంగణంలో పాలకవర్గ సభ్యులు, అధికారుల సమక్షంలో లెక్కించారు. హుండీ ఆదాయం రూ. 1,28,385లు రాగా, 30 తులాల వెండి వచ్చినట్లు ఆలయ పాలక వర్గ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కృష్ణయ్య, ఈవో మదనేశ్వర్‌రెడ్డి, నాయకులు నాగిరెడ్డి, రామ్మోహన్, గోపాల్, వెంకట్‌రెడ్డి, ఆంజనేయులు, మొగులయ్య, నారాయణరెడ్డి, నరేందర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

నవాబ్‌పేట, జనవరి 10 : మండలంలోని యన్మన్‌గండ్ల బీసీ బాలికల వసతి గృహం, కళాశాల బాలికల వసతి గృహాల్లో బుధవారం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ నరేశ్‌చంద్ర పాల్గొన్నారు.

శతాధిక వృద్ధురాలు మృతి

శాంతమ్మ(ఫైల్)

మూసాపేట, జనవరి 10 : మూసాపేట మండలంలోని చక్రాపూర్‌కు చెందిన బోయ శాంతమ్మ (112) బుధవారం మృతిచెందింది. శాంతమ్మ, బాలకృష్ణయ్య దంపతులకు ఇద్దరు కుమారులు, ఏడు మంది కూతుళ్లు సంతానం ఉన్నారు. కాగా, బాలకృష్ణయ్య 50ఏండ్ల కిందటే మృతిచెందాడు. శాంతమ్మ జొన్న రొట్టె, అంబలి మాత్రమే ఎక్కువగా ఆహారంగా తీసుకునేదని కుటుంబ సభ్యులు తెలిపారు.

ప్రజా సమస్యలు పక్కదారి

మూసాపేట, జనవరి 10 : సంక్షేమ పథకాల పేరుతో ప్రభుత్వం కాలయాపన చేస్తూ ప్రజల నుంచి సేకరచించిన వివరాలను బయటి వ్యక్తుల చేతుల్లో పెడుతున్నారని జెడ్పీటీసీ ఇంద్రయ్యసాగర్, ఎంపీపీ కళావతి అధికారులను నిలదీశారు. మూసాపేట రైతువేదికలో బుధవారం ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త ప్రభుత్వం ఏర్పడి నెల రోజులు గడిచినా ప్రజా సమస్యలను పట్టించుకోకుండా దరఖాస్తుల పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నదన్నారు. రైతులకు అందించే పెట్టుబడి సాయం చాలా మంది రాకపోవడంతో గ్రామాల్లో ప్రశ్నిస్తున్నారని తెలిపారు. అచ్చాయిపల్లి సర్పంచ్ చంద్రశేఖర్, నందిపేట సర్పంచ్ శేఖర్ మాట్లాడుతూ జనవరి నుంచి కరెంటు బిల్లులు ప్రభుత్వమే చెల్లిస్తుందని చెప్పినందుకు ప్రజలు కట్టాలా వద్దా అని తమని అడుగుతున్నారని తెలిపారు. అందుకు విద్యుత్ అధికారులు స్పందిస్తూ ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకు ఎలాంటి అదేశాలు ఇవ్వలేదన్నారు. నిజాలాపూర్ నుంచి మహ్మద్‌హుస్సేన్‌పల్లి వరకు మంజూరైన బీటీ రోడ్డును వెంటనే వేయించాలని, నందిపేటలో మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదని, తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, నెలకొన్న సమస్యలను ప్రజా ప్రతినిధులు సభ దృష్టికి తీసుకొచ్చారు. సమావేశంలో ఎంపీడీవో స్వరూప, తాసీల్దార్ బ్రహ్మంగౌడ్, వైస్ ఎంపీపీ రవీందర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు సీజీ గోవర్ధన్, సత్యనారాయణ, సంతోష్, పల్లవి, సర్పంచులు సాయిరెడ్డి, చంద్రశేఖర్, శేఖర్ పాల్గొన్నారు.

'పది' పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

- డీఈవో రవీందర్



పెద్దఆదిరాల పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో రవీందర్

జడ్చర్లటౌన్, జనవరి 10 : పదో తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా విద్యాధికారి రవీందర్ అన్నారు. జడ్చర్ల మండలం పెద్ద ఆదిరాల జెడ్పీ హైస్కూల్‌లో బుధవారం డీఈవో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. వచ్చే వార్షిక పరీక్షల్లో పదో తరగతి విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. ఉత్తమ ఫలితాల కోసం విద్యార్థులు తీసుకోవాల్సిన చర్యలను గురించి పలు విషయాలను సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం. మల్లయ్య, ఉపాధ్యాయులు ఉన్నారు.

నియోజకవర్గస్థాయి క్విజ్ పోటీలు

మండలంలోని కోడుగల్ గ్రామ జెడ్పీహైస్కూల్‌లో బిగ్‌హెల్ప్ సంస్థ ఆధ్వర్యంలో నియోజకవర్గస్థాయి క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో మొత్తం 23 పాఠశాలలు పాల్గొనగా, బాదేపల్లి బాలుర జెడ్పీహైస్కూల్ మొదటిస్థానంలో నిలిచింది. కోడుగల్ జెడ్పీహైస్కూల్ రెండోస్థానంలో నిలవగా, ఊర్కొండపేట రెసిడెన్షియల్ పాఠశాల తృతీయ బహుమతి సాధించింది. క్విజ్‌పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు జిల్లా విద్యాధికారి రవీందర్ బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఏఎంవో శ్రీనివాసులు, సర్పంచ్ మమత, జీహెచ్ఎం శ్రీనివాస్, బిగ్‌హెల్ప్ సంస్థ ప్రతినిధి పురుషోత్తంయాదవ్ పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

తేది: 10-01-2024

సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ శ్రీ మల్‌రెడ్డి సుదర్శన్ రెడ్డి, తండ్రి ఎం. నారాయణ్ రెడ్డి R/o ఇం.నం. 4-6-69/2/A, వాసుదేవ్‌రెడ్డి నగర్ వారు మహబూబ్‌నగర్ జిల్లా, మూసాపేట్ మండలం, జనంపేట గ్రామం వద్ద గల సర్వే నం. 117/ /లో ఎ.1.09 గుంటల విస్తీర్ణం గల వ్యవసాయ భూమిని 1. బోగిని దశరథ్, తండ్రి, కూర్మయ్య, 2. బోగిని ఆంజనేయులు, తండ్రి నారాయణ మరియు 3. బోగిని కూర్మయ్య, తండ్రి నారాయణ, R/o జనంపేట గ్రామం, మూసాపేట మండలం, మహబూబ్‌నగర్ జిల్లా, తెలంగాణ, ఖాతా నంబర్లు వరుసగా 699, 52 & 698 కలిగిన వారి నుండి విలువైన అమ్మకం ప్రతిఫలం చెల్లించుట ద్వారా కొనుగోలు చేయుటకు ఉద్దేశిస్తున్నారు. సదరు ఆస్తికి సంబంధించి సదరు లావాదేవీకి సంబంధించి ఏదేని ప్రయోజనం, తాకట్టు, హక్కులేదా టైటిల్ కలిగిన ఎవరైనా వ్యక్తి/ వ్యక్తులు మరియు ఏవేని ఆర్థిక సంస్థలు ఈ బహిరంగ ప్రకటన తేది నుండి 7 (ఏడు) రోజులలోగా చెల్లుబాటుగు డాక్యుమెంటరీ రుజువుతో తమ అభ్యంతరాలు తెలియజేయమన్నారు. లేనియెడల ఏవిధమైన అభ్యంతరాలు లేవని భావించబడును మరియు నా క్లయింట్ తన పేరున రిజిస్టర్డ్ సేల్ డీడ్ ఎగ్జిక్యూట్ చేసుకునేందుకు ముందుగు సాగుతారు.

అందువల్ల ఈ ప్రకటన.

సం/- కె. పాండు రంగారెడ్డి, హెచ్. రాంసింగ్-అడ్వకేట్స్
ఫ్లాట్ నం. B1, B-బ్లాక్, లక్ష్మీ నివాస్, దుర్గా ఎన్‌క్లేవ్, లక్ష్మీనివాస్, R.K.నగర్, అత్తాపూర్, రాజేంద్రనగర్, హైదరాబాద్-500048. సెల్ : 9848078254

బహిరంగ ప్రకటన

తేది: 10-01-2024

సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ శ్రీ మల్‌రెడ్డి సుద